# అమరజ్యోతి

రచన : జంగంపల్లి లక్ష్మీరాజ్యం

ప్రథమ శోభనపు రాత్రి. గది అంతా చక్కగా అలంకరించారు. హంసతూలికాతల్పం ఎనలేని పుష్పసౌరభాలచే మత్తెక్కిపోతోంది. చుట్టూర అందమైన చిత్రాలు.

మాధవుడు రాధ పైటను చిలిపిగా తొలగిస్తున్నాడు. మౌనంతో కృంగిపోతూ, చెప్పలేని బిడియంతో సతమతమౌతోంది, చిలిపి కోరికలతో రాధ.

శ్రీరాముడు, సీత మెళ్ళో పుష్పమాలికనువేసి తదేకంగా చూస్తున్నాడు. సీత క్రీగంటిచూపుతో, అతడు పరవశమైపోతున్నాడు. సదాశివుని వొళ్ళో పార్వతి బిగికౌగిల్లో మత్తుగా కరిగిపోతోంది.

మెత్తగా అమర్చిన ఫోంబెడ్స్ మరియు పిల్లోస్, టీపాయ్‌మీద రకరకాల ఫలంలు, పాలు యుంచారు. అగరువత్తుల సువాసనతో గదంతా గుప్పెడు పరిమళాన్ని వెదజల్లుతోంది.

మెల్లిగా తలుపు తెరుచుకుంది.

రాధ సిగ్గు దొంతరలు సంతరించుకొని ఓరచూపులతో ఇటువైపు చూసింది.

గంభీరవదనం, ఆకర్షనీయమైన కళ్ళు, చక్కని పెదవులు, సిల్కు లాల్చీ, దోవతి ధరించి మావులు ఎటకో సారించాడు మాధవ్.

పొడిదగ్గు దగ్గింది రాధ.

'రాధా ! సిగ్గు పడతావేం ! ఇలారా !' అంటూ కనుసైగతలతో పలకరించాడు మాధవ్.

రాధ మౌనంతో కృంగిపోయింది. మాధవ్ చేరువగా వచ్చాడు, పూలజల్లులా పులకరించిపోయింది రాధ. రాధ ముఖంలోకి తొంగిచూశాడు.

చందమామలాంటి ముఖం, చారడేసి కళ్ళు, లేత పెదవులు, గులాబి బుగ్గలు ఎనలేని అందంతో మిలమిల మెరిసిపోతోంది, ఆ అందానికి ముగ్ధుడైయ్యాడు.

'రాధా ! మనం ఈరోజు ఒకరి నొకరం మనస్సు విప్పి మాట్లాడుకోవాలి. ఏవిషయాలు దాచకుండా తనివితీరా మాట్లాడుకోవాలి. రాధా ! నిన్ను నేను మనస్ఫూర్తిగా ప్రేమించుచున్నాను' అన్నాడు మాధవ్.

'మీవంటి ఉత్తములు నాకు భర్తగా లభించడం, నా అదృష్టమండి' మధురకంఠంలా అంది రాధ. ఆమె ప్రేమానురాగానికి కరిగిపోయాడు మాధవ్. ఆ చిరు వెలుగులో నల్లని వాలుజడ, నల్లనిత్రాచులా నిగనిగలాడుతోంది.

బయట వెన్నెల భూదేవిని మత్తుగా ఆలింగనం చేసుకొంటుంది, వెన్నెలలో తడిసిపోతూ, కరిగిపోతూవున్న భూదేవి వెన్నముద్దలా వుంది. రాధను తన బాహుబంధాల్లో బిగించాడు.

రాధా సిగ్గు మొగ్గయింది.

తదనంతరం తన్మయులై, రతీ మన్మథుల్లా ఊహపు టంచులలో విహరిస్తూ, కౌగిలింతల్లో మునిగిపోయి, ఆనంద డోలికల్లో ఆ అన్యోన్యదంపతులు మృదుమధురంగా తేలిపోయారు, ఆ మధురమైన హాయిలో ....

ఉదయం ఏడుగంటలవుతుంది. డ్రాయింగ్‌రూంలో కూర్చొని మాధవ్ ఆఫీస్ కాగితాలు తిరిగేస్తున్నాడు, పూజ గదిలోనుంచి శ్రీమతిగారి పారాయణ, వీనులవిందులా, ఎంతో శ్రావ్యంగా వినిపిస్తున్నాయి. పూజ పూర్తి అయినట్టుంది. ఘంటానాధం వినిపించిన కొంతసేపటికి హారతి పళ్ళెంతో అడుగుపెట్టిం దావిడ. ఆమె యిచ్చిన దైవ ప్రసాదం భక్తిశ్రద్ధలతో కళ్ళ కద్దుకొని నోట్లో వేసుకొన్నాడు మాధవ్.

* * *

రోజులవుటలు గబగబ చెరిగిపోతున్నవి. కాని వారికి సంతానం కలుగలేదు. ఎన్నో వ్రతాలు, పూజలు, మ్రొక్కులు సలిపారు. ఆ భగవంతుడికి వాళ్ళపైన కరుణ, కటాక్షము కలుగలేదు. అయినను వాళ్ళు చేయనిపూజలంటూ లేవు. కాని లాభం లేకపోయింది.

ఒకనాడు రాధ, మాధవ్‌లు కలిసి డాక్టర్ రాంకుమార్ వద్దకు వెళ్ళారు. తదనంతరం యిద్దరికి పరీక్షలు జరిపాడు. క్షణంసేపు నిర్ఘాంతపోయాడు, డాక్టర్ రాంకుమార్.

'సారీ ! మాధవ్ ! రాధకు బిడ్డలు కలగడం అసంభవం' అంటూ లాభం లేదన్నట్లుగా తల వూపాడు.

అపుడు సమయం రాత్రి గం. 8-00 కావస్తోంది. ఆ చీకటిలోనే సన్నసన్నని సీటితుంపరలు అప్పుడే మొదలయ్యాయి. డాక్టర్ రాంకుమార్‌వద్ద సెలవు తీసుకొని ఇద్దరూ నివాసం చేరారు.

ఆరోజు మొదలు మాధవ్ మనస్సు పరిపరివిధాల పరుగిడుచున్నది, ఏదో పరధ్యానంగా ఆలోచిస్తూ కూర్చున్నాడు,

ఏదో పోగొట్టుకున్నవాడిలా అటూ, యిటూ పచార్లు చేస్తున్నాడు. అంతలో ఫిల్టర్ సిగరెట్టు వెలిగించి, తిరిగి సోఫాలో కూర్చొని తదేకంగా ఆలోచించసాగాడు.

'నా బ్రతుకింతేనా ! భగవాన్ ఎందుకు నాకీ శిక్ష ? నా రాధ గొడ్రాలిగా బ్రతుకగూడదు. రాధకు బిడ్డలు కలగాలి. పసిపాపలతో రాధ సౌభాగ్యవతిగా వర్ధిల్లాలి. నా రాధ అపనిందలపాలు కాకూడదు. అందరి స్త్రీలలాగే నా రాధగూడా 'మాతృమూర్తి' అని ఈలోకానికి చాటి చెప్పాలి. నిగూఢమైన ఆశ కొండల్ని వెలిగించే చిరుదీపంలా వుంది. కారు

ఎల్లప్పుడూ........
టి. ఎన్. హెచ్. వారి
* సైనిక్స్ * ఆర్. ఓ.
కలర్ బనిన్లనే
ఉపయోగించండి.
ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు :—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం - 4.

చీకటిలో చిక్కుకున్న దౌర్భాగ్యులకి వేగుచుక్క వెలుగే చాలంటారు. భార్యాభర్తల ప్రేమానురాగాల ఫలితమే పాపలే కదా! అందుకు తనేం చేయాలి?' ఆలోచనలతో అతని తల వేడెక్కిపోయింది.

ఏమండీ....?' అన్న పిలుపుతో వాస్తవిక ప్రపంచంలోకి వచ్చాడు మాధవ్.

'కాఫీ, తీసుకోండి! అంటూ అందించింది రాధ.

కాఫీ చేతిలోకి తీసుకొని రాధ ముఖంలోకి తదేకంగా చూడసాగాడు మాధవ్. ఆమెముఖంలో అమాయకత్వం, జాలి తప్ప వేరే గోచరించలేదు అతనికి.

* * *

ఆ మర్నాటినుంచి రాధ చాలా సీరియస్ ఐంది. జ్వరం తీవ్రంగా మండిపోతోంది. రాత్రి కలలో పిచ్చి, పిచ్చిగా మాటలాడసాగింది. ముచ్చెమటలు పోస్తున్నాయి, మాధవ్‌కి చాలా భయం వేసింది. ఈ హఠాత్పరిణామానికి గాబరా పడిపోయాడు. రాత్రంతా మెలకువగానే ఆలోచనలతో కాలం గడిపాడు మాధవ్.

ఉదయమే వెళ్ళి డాక్టరును తీసుకొచ్చి టెస్ట్ చేయించాడు. రాధను పరీక్షచేసి రెండు ఇంజెక్షన్‌లు చేశాడు. ట్యాబ్‌లెట్స్ మరియు టానిక్ వ్రాసిచ్చాడు. ఈ మందులు వాడండి. తప్పక నయమౌతుంది అంటూ చెప్పి వెళ్ళాడు డాక్టర్.

వారంరోజులు కావస్తోంది. కాని, రాధకు జ్వర తీవ్రత మాత్రం తగ్గలేదు.

* * *

రాధ రోజురోజుకు నీరసించిపోతుంది. జ్వరం తగ్గుముఖం పట్టడంలేదు. ఆమెముఖంలో మునుపటిలా కాంతి లేదు. ఎండిన డొక్క....చప్పనదవడలు....పీక్కుపోయిన కళ్ళు....అరటిపూచల్లాంటి కాళ్ళు ...బలపాల్లాంటి చేతులు అస్థిపంజరంలా తయారైంది రాధ. రాతిమీద చెక్కిన గ్రీకు శిల్పంలా అవుపిస్తున్న దామె.

ద్విదశమానభవం నిండని రాధ ......జవసత్వాలుడిగి .... అరవైయేళ్ళ ముదుసలిలా అగుపిస్తున్నది. మాధవ్ కళ్ళలోని అశ్రుధారలు అనంతవాహినిలా ప్రవహించాయి.

రాత్రి పదిగంటలు కావస్తోంది. హఠాత్తుగా రాధకు జ్వరం తీవ్రమైంది. పిచ్చి, పిచ్చిగా వదరసాగింది. శరీరమంతా అగ్నిగోళంలా కాలిపోతోంది.

ఈ హఠాత్పరిణామానికి ఒక్కసారిగా మాధవ్ గాబరా పడిపోయాడు.

మాధవ్‌లో ఆవేదన...ఆరాటం .,ఆందోళన....భయం. ....ఇంకా ఎన్నో ఈ ప్రపంచంలో తనకి మిగిలివున్న ఆస్తి రాధే.

డాక్టరును తీసుకొనివచ్చాడు మాధవ్. తీరా ఓ పావుగంట క్రితం రాధను క్షుణ్ణంగా పరీక్షచేసి. డాక్టరు ఇక లాభం లేదన్నాడు.

ఆమాట విన్న మాధవ్ క్షణంసేపు మ్రాన్పడ్డాడు. కళ్లు నీళ్ళతో నిండిపోయాయి.

'ఏమండీ! నాలుక పిడచకట్టుకుపోతుంది ...... శరీరం తూలుతోంది...తల తిరిగిపోతుంది...కళ్ళు బైర్లు క్రమ్ముతున్నాయి ......' మెలికలు తిరిగిపోతూ అంది రాధ, ఏమండీ నా తుదిఘడియలు సమీపించింది. మీరు మళ్ళీ పెళ్ళి చేసుకోండి అంది. ఆమాటవిన్న మాధవ్‌కి తల తిరిగి మైకం వచ్చింది. ఆ మైకంనుంచి తేరుకొనేలోగ రాధ అమరజ్యోతిలో కలిసిపోయింది.

మన్నికకు, ఆహ్లాదానికి....
పంజు టెక్స్ వారి
* మాస్టర్ * ఫాంటెక్స్
ఫైన్ బనియన్లనే వాడండి.
ఆంధ్రా మరియు, ఒరిస్సా ఏజెంట్లు:—
దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.

Edited and Published by A. N Raghavachar, No. 10, Murugesa Mudali St., Madras-600079
Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 47, Badrian Street, Madras-600 001.